నిండుకుండలా సింగూరు ప్రాజెక్టు

పుల్‌కల్, నవంబరు 8, ప్రభాతవార్త: మండలపరిధిలోని సింగూరు జాలా శయం వరద నీటితో నిండు కుండలా మారింది. ప్రాజెక్టు నిండు కుండలా మారడంతో హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి పర్యాటకులు ప్రాజెక్టు చెంతకు చేరుకుని ప్రాజెక్టు అందాలను ఆస్వాదిస్తున్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ డి.ఎస్.చౌహాన్

రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 8, ప్రభాతవార్త : ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కమీషనర్ డీ.ఎస్. చౌహాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు రామాయంపేట మున్సిపాలిటీలోని మార్కెట్ కమిటీని తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కమీషనర్ డీ.ఎస్. చౌహాన్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. అంతే కాకుండా సెంటర్ నిర్వాహకులు సరిగ్గా పని చేయడం లేదని, వారి పని తీరుపై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీల్లో భాగంగా రామాయంపేట మార్కెట్ కమిటీని తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ ఎం. నగేష్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు హరికృష్ణ, సరేష్‌రెడ్డి, స్థానిక తహశీల్దార్ రజిని, వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్‌నారాయణ, పిఎసిఎస్ సీఈవో పుట్టి నర్సింలుతో పాటు పలువురు అధికారులు, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

కాంగ్రెస్ హయాంలో చెరుకు రైతులకు ప్రయోజనం

మంత్రి దామోదర్ రాజనర్సింహా, ఎంపి సురేష్‌కుమార్

న్యాల్‌కల్/రాయికోడ్, నవంబరు 8, ప్రభాతవార్త: చెరుకు పంటను సాగు చేస్తున్న రైతుల ప్రయోజనార్థం ప్రారంభించిన చక్కర కర్మాగారాన్ని ప్రారంభించడం జరిగిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహా, జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ అన్నారు. శుక్రవారం రాయికోడ్, న్యాల్‌కల్ మండలాల శివారులో ఏర్పాటు చేసిన గోదావరి గంగ చక్కర కర్మాగారాన్ని మంత్రి దామోదర్ రాజనర్సింహా ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి రైతుల సమక్షంలో ప్రారంభించారు. చక్కర కర్మాగార ఏర్పాటుతో చెరుకు రైతులు పలు ప్రయోజనాలు అందుకోగలుగుతారని మంత్రి, ఎంపి వివరించారు. కార్యక్రమంలో ఆయా మండలా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి బంగారు శాలువాతో సత్కారం

బంగారు శాలువాను సిఎం రేవంత్‌రెడ్డికి అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న శ్రీనివాస్

హుస్నాబాద్ రూరల్, నవంబరు 7, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ హుస్నాబాద్ మాజీ పట్టణ అధ్యక్షుడు వినూత్నరీతిలో శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యాదాద్రి దేవాలయంలో దైవ దర్శనానికి వెళ్లగా ఆయనను ఎమ్మెల్యే, రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కొండ సురేఖ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారులు నరేందర్‌రెడ్డి ఎంపి కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేల సమక్షంలో అగ్గిపెట్టెలో పట్టే బంగారు శాలువాతో సత్కరించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సిరిసిల్ల చేనేత కార్మికుడు నల్ల విజయ్‌తో పాటు తదితరులు ఉన్నారు. గత ఉగాది వేడుకల్లో హుస్నాబాద్‌లోని మంత్రి క్యాంను కార్యాలయంలో సైతం మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అక్కు శ్రీనివాస్ బంగారు శాలువాతో సత్కరించిన విషయం తెలిసిందే.

ఇంటింటి సర్వేను విజయవంతం చేయాలి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి హరిచందన

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి హరిచందన

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను ముందస్తుగా వివరించాలని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి హరిచందన అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణపై ఆర్డీఓలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. సమాచార సేకరణలో ఎలాంటి కాంప్రమైజ్ లేకుండా ప్రజలను కన్విన్స్ చేసి సంపూర్ణంగా సేకరించాలన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్న మాస్టర్ ట్రైనర్లు, జిల్లా అధికారులను తెలుసుకొని ప్రజలకు వివరించాలన్నారు. సేకరించిన డాటాను జాగ్రత్తగా ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి మాట్లాడుతూ జిల్లాలో 3 లక్షల 45 వేల 230 కుటుంబాలు ఉన్నాయన్నారు. సర్వేలో 2032 మంది ఎన్యూమరేటర్లు, 240 మంది సూపర్‌వైజర్లను నియమించామని ఇంటింటికి స్టిక్కరింగ్ దాదాపు పూర్తి కావచ్చిందన్నారు. అంతకు ముందు గజ్వేల్ పట్టణం, కుకునూర్‌పల్లి మండలం రామచంద్రపూర్, గ్రామాలలో నిర్వహించిన సామాజిక,ఆర్థిక, విద్యా ఉద్యోగ,రాజకీయ, కుల సర్వేన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీఓలు సదానందం,రామ్మూర్తి, చంద్రకళ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేలో తప్పులు లేకుండా నమోదు చేయాలి

కొండపాక, నవంబరు 8, ప్రభాతవార్త : ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఎన్యూమరేటర్లు ఎలాంటి తప్పులు దొర్లకుండా సామాజిక,ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, కుల గణన నమోదు చేయాలని జిల్లా ప్రత్యేకాధికారి, ఐఎఎస్ హరిచందన సూచించారు. శుక్రవారం కుకునూరుపల్లి మండల పరిధిలోని రామచంద్రపూర్‌లో కుల గణన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో బాగంగా ఈ నెల 6వ తేది నుంచి జిల్లా వ్యాప్తంగా ఎన్యూమరేటర్లు ఇంటింటికి తిరిగి యాజమాని పేరుతో స్టిక్కర్ వేస్తున్నారని తెలిపారు. అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటింటి సర్వేను అధికారులు ప్రభుత్వం ఇచ్చిన పార్మేట్‌ల్లో కుల గణన నమోదు చేస్తారన్నారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు అవసరమైన అన్ని కాగితాలను తమ వద్ద సిద్ధంగా ఉంచుకొని సర్వేకు వచ్చిన ఎన్యూమరేటర్లకు సహకరించాలని సూచించారు. వివరాలన్ని పక్కగా నమోదు చేసేలా అధికారులు చర్యలు తీసుకొవాలని అదేశించారు.

క్షేత్రస్థాయిలో సర్వేను అధికారులు ఎప్పటి కప్పుడు పరిశీలిస్తు సిబ్బందికి తగిన సూచనలు, సలహాలను ఇవ్వల న్నారు. అయన వెంట గజ్వేల్ అర్డిఒ చంద్రకళ, కుకునూరుపల్లి తహసీ ల్దార్ మల్లికార్జున్‌రెడ్డి, సర్వే క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో 3లక్షల 40 వేల ఎకరాల్లో పత్తి సాగు

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

రాయికోడ్, నవంబరు 8, ప్రభాతవార్త: జిల్లాలో 3 లక్షల 40వేల ఎకరాల్లో రైతులు పత్తి పంటను సాగు చేశారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహా అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని నాగ్వార్ గ్రామంలో ఎస్‌బిఎఫ్ కాటన్ కార్పొరేషన్‌లో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో పంట దిగుబడి ఆశాజనకంగా ఉందని, సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుండటంతో రైతులు ప్రయోజనం పొందుతారన్నారు. పత్తి పంటకు మద్దతు ధర ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే ధర అందరికి అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. పత్తిని బాగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. తేమ శాతం 8 నుంచి 12లోపు ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం మేలు రకం పత్తికి రూ. 7521, మధ్యరకం పత్తికి రూ. 7471, మూడో రకం పత్తికి 7121 రూపాయలను ప్రకటించిందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ), వ్యవసాయ మార్కెట్, రవాణ శాఖల అధికారులు సహకరించేందుకు సిద్దంగా ఉంటారని మంత్రి స్పష్టం చేశారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా లబ్ది పొందాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగదీష్, ఆర్‌డిఓ రామిరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఏడిఏ సత్యనారాయణ, ఆయా శాఖల అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నాగ్వార్‌లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

వాటర్‌ట్యాంక్ వద్ద బురదను తొలగిస్తున్న పారిశుధ్య సిబ్బంది

వార్త ప్రభావం

బురదను తొలగించిన పారిశుధ్య సిబ్బంది

చౌటకూరు, నవంబరు 8, ప్రభాతవార్త: మండల పరిధిలోని శేరిరాంరెడ్డి గూడెంలోని రక్షిత మంచినీటి ట్యాంకు వద్ద పేరుకుపోయిన చెత్త, చెదారం, బురధను శుక్రవారం పారిశుద్ద సిబ్బంది తొలగించారు. గురువారం 'మంజీర పైప్‌లైన్ లేకేజీతో రోడ్డుపై వృధాగా తాగునీరు' శీర్షికతో 'ప్రభాతవార్త' సమస్యలను వెలుగులోకి తేగా స్పందించిన పంచాయతీ బాధ్యులు ట్యాంక్ వద్ద శుభ్రం చేశారు. పైప్‌లైన్ లీకేజీ మరమ్మతు పనులను సైతం పంచాయితీ అధికారులు నిర్వహించి తాగునీరు వృధాకాకుండా చర్యలు తీసుకోవడం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ పరిశుభ్రతకు చొరవ చూపిన ప్రభాతవార్తను ప్రశంసించారు.

ఇండస్ట్రియల్ పార్క్ కోసం మా పొట్ట కొట్టకండి అంటూ...

ఆర్డీవో కార్యాలయం ఎదుట చౌటపల్లి గ్రామస్థుల ధర్నా

హుస్నాబాద్ రూరల్, నవంబరు 7, ప్రభాతవార్త : అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో ఇండస్ట్రియల్ ఏర్పాటుకు తమ భూములను తీసుకోవద్దంటూ గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. గ్రామంలో పార్క్ నిర్మాణ ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో రాంమూర్తికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్టాడుతూ గ్రామంలోని 312 సర్వే నెంబర్‌లో పేద కుటుంబాలకు చెందిన తమకు ప్రభుత్వం ఒక్కొక్కరికి 5 నుండి 20 గుంటల భూమి కేటాయించి పట్టాలు ఇచ్చిందని, అప్పటి నుండి ఆ భూమిని సాగు చేసుకుంటూ తమ కుటుంబాలను పోశించుకుంటున్నామన్నారు. ప్రస్తుతం ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటకు స్థానిక శాసనసభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్ భూములను సర్వే చేయాలని చేయాలని రెవేన్యూ అధికారులను ఆదేశించారన్నారు. చదువు రాని తమకు అధికారులు ఇంగ్లీష్‌లో ఉన్న పత్రాలను తీసుకొచ్చి సంతకాలు పెట్టించుకున్నారని వాపోయారు. ఇక్కడ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తే దాదాపు 150 కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని కావున అధికారులు ఈ సర్వేను ఆపివేయాలని లేని పక్షంలో సర్వేను అడ్డుకుంటామని హెచ్చరించారు.



ఆర్‌డివోకు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

వివరాలు తెలుపుతున్న సిఐ జాన్‌రెడ్డి, ఎస్ఐ లింగం, పోలీసులు

మహిళ హత్య కేసులో నిందితుల రిమాండ్

నర్సాపూర్, నవంబరు 8, ప్రభాతవార్త: ఒక మహిళా హత్య కేసును నర్సాపూర్ పోలీసులు ఛేదించారు. మహిళా హత్య కేసులోని నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ జాన్‌రెడ్డి, ఎస్ఐ లింగం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు నెలల క్రితం నర్సాపూర్ మండలంలోని ఎల్లారెడ్డిగూడా తండాకు చెందిన అంగోత్ శాంత(45) సెప్టెంబర్ 9, 2024న నర్సాపూర్ పట్టణానికి కూరగాయలు అమ్మడానికి వచ్చి ఇంటికి రాకపోవడంతో భర్త, కుటంబ సభ్యులు ఎంత వెదికిన ఆచూకీ లభించలేదు. దీంతో భర్త నర్సాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ లింగం మిస్సింగ్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది. దర్యాప్తులో ఎల్లారెడ్డిగూడా తండాకు చెందిన సబావత్ అరుణ మృతురాలు శాంతకు మధ్య పాతకక్షలు ఉన్నట్లు తెలిపారు. దీంతో శాంతను ఎలాగైన చంపాలని అరుణ నిర్ణయించుకొని నర్సాపూర్ కల్లు డిపోలో పరిచయం అయిన కొండాపూర్ గ్రామానికి చెందిన చిన్నాగనుగ శ్రీను, అదేగ్రామానికి చెందిన మరో వ్యక్తి కంజర్ల వెంకటయ్యతో మృతురాలు శాంతకు తనకు మధ్యన ఉన్న గొడవల గురించి తెలియజేసి శాంతను ఎలగైనా చంపాలని అందుకు మీకు 10 వేల రూపాయిలు, శాంత వద్ద నున్న కాళ్ల కడియాలు ఇస్తానని చెప్పినట్లు తెలిపారు. శాంతను చంపడానికి ఒక పథకం ప్రకారం తేదీ 11.9.2024న శాంత కూరగాయలు అమ్ముకోవడానికి నర్సాపూర్‌కు రాగా విషయం తెలుసుకున్న సభావత్ అరుణ మిగతా ఇద్దరికి తెలుపగా అందరు కలిసి నర్సాపూర్ కల్లు డిపోలో శాంతను కలిసి మాయ మాటలు చెప్పి శాంతను నల్లవల్లి గ్రామ శివారులోని అడివీ ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ వారు తెచ్చుకున్న మద్యం తాగిన తర్వాత శాంతను చున్నీతో గొంతు గట్టిగా నులిమి చంపివేశారని తెలిపారు. ఈ మేరకు శాంతను చంపేసీ శాంతకున్న కాళ్ల కడియాలను తీసుకొని మృతదేహాన్ని అక్కడే వదిలేసి వెళ్లి పోయారని తెలిపారు. శాంతకున్న కాళ్ల కడియాల నర్సాపూర్‌లో ఒక షాప్‌లో అమ్ముకున్నారు, కడియాలు అమ్మగావచ్చిన డబ్బులు శ్రీను, వెంకటయ్య చెరి సమానంగా పంచుకున్నారు తర్వాత సభావత్ అరుణ తాను ముందుగా ఇస్తానని చెప్పిన రూ. 10 వేల బదులుగా రూ. 5 వేలు మాత్రమే ఇచ్చారని మిగతా రూ. 5 వేలు తర్వాత ఇస్తానని చెప్పిట్లు తెలిపారు. ఈ క్రమంలో సిఐ జాన్‌రెడ్డి, ఎస్ఐ లింగం లతో పాటు పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్స్ ఉపేందర్, శ్రీకాంత్, రవి, సురేశ్, హోం గార్డులు జోగయ్య, పోచయ్య లు రెండు బృందాలుగా విడిపోయి దర్యాప్తులో బాగంగా నిఘావేసి ఈ ముగ్గురి నేరస్తులను పట్టుకొని విచారణ చేయడంతో ఈ విచాణలో కేసు బట్ట బయులు అయ్యింది. నిందితులు నేరం ఒప్పుకున్న నేపథ్యంలో వారిని అరెస్ట్ చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి రిమ్డాండ్ కు తరలించారు.

మిల్లర్లకు పనితీరును బట్టి ధాన్యం కేటాయిస్తాం

రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ డి.ఎస్. చౌహాన్

రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 8, ప్రభాతవార్త : రైస్‌మిల్లర్లకు పనితీరునుబట్టి ధాన్యం కేటాయించడం జరుగుతుందని రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ డి.ఎస్.చౌహాన్ అన్నారు. శుక్రవారం రామాయంపేట మున్సిపాలిటీలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో మెదక్ జిల్లా రైస్‌మిల్లర్స్‌తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతీ గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతుల వద్దకే ప్రభుత్వ యంత్రాంగం వస్తుందని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. రాష్ట్రంలో ఉత్పత్తితో పాటు క్వాలిటీని పెంచడం జరిగిందని తెలిపారు. మిల్లర్ల సహకారంతో ధాన్యం సేకరించడం, మిల్లింగ్ చేయడం జరుగుతుందని చెప్పారు. రైతులు పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి కాంట అయిన మూడు, నాలుగు రోజుల్లోనే చెల్లింపులు జరుగుతాయని అన్నారు. నాణ్యమైన ధాన్యం ప్రతీ బస్తాలో 40.650 కిలోలుగా తూకం వేయడం జరుగుతుందని చెప్పారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, అదేవిధంగా శుభ్రపరిచి తేవాలని కోరారు. పంట పూర్తిగా పండి కోతకు ఆస్కారం ఉన్నప్పుడే కోయాలని తెలిపారు. పచ్చిగా ఉన్నప్పుడు కోయడం మంచిది కాదని అన్నారు. ఆరబెట్టి తీసుకువచ్చిన ధాన్యానికి మంచి మద్దతు ధర కల్పించడం జరుగుతుందని, ఎలాంటి కోతలు చేయబడవని తెలిపారు. పచ్చి పంటకోయడం నేరమని ఆయన అభిప్రాయపడ్డారు. అధికారులు నీతి నిజాయితీగా పనిచేయడం ద్వారా మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. రైతులు ఈ విషయాన్ని గ్రహించాలని పేర్కొన్నారు. రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ జిల్లాలో 490 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సన్నరకం వడ్లు కొనుగోలు అవసరమైన చోట ప్రత్యేకంగా ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 6 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ట్యాబ్ ఎంట్రీలు త్వరగా చేసేందుకు సంబంధిత వారికి తెలియపరుస్తామని అన్నారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే తెలుపుటకు టోల్‌ఫ్రీ ఏర్పాటుచేయడం జరిగిందని, టోల్‌ఫ్రీలో వచ్చిన సమస్యలకు ఎప్పటికప్పుడు సమాధానాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చంద్రపాల్, రా రైస్ అధ్యక్షులు వీరేశం, జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన రైస్‌మిల్లర్స్, డిఆర్‌డిఏ పిడి శ్రీనివాస్‌రావు, ఎల్‌డిఎం, స్థానిక తహశీల్దార్ రజిని, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డి.ఎస్.చౌహాన్

ఎగ్జిబిషన్ గ్రౌండులో భక్తుల దర్శనానికి

శ్రీ కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి నమూన విగ్రహం

కొమురవెల్లి, నవంబరు 8, ప్రభాతవార్త :

భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించాలని హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా హైదారాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండులో దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు కొమురవెల్లి మల్లికార్జున స్వామి విగ్రహ నమూనా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మూడు రోజుల పాటు శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి విగ్రహం జంట నగరాల భక్తులు దర్శించికుంటారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బాలాజీ, అర్చకులు అంజనేయులు, మనోహర్, శివప్రసాద్, శివకుమార్, కంప్యూటర్ అపరేటర్ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

వివరాలు తెలుపుతున్న డిఎస్‌పి పి రామ్మోహన్‌రెడ్డి

చోరీలకు పాల్పడుతున్న ముగ్గురి అరెస్ట్

-12లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు స్వాధీనం

జహీరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త: ఆన్‌లైన్ ఆటలకు అలవాటు పడి జల్సాలకు బానిసై దొంగతనాలు చేస్తున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసి బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్న సంఘటన శుక్రవారం పట్టణ పరిధిలోని పస్తాపూర్ శివారులో చోటు చేసుకుంది. శుక్రవారం పట్టణంలోని పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి ఆదేశాల మేరకు డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి, పట్టణ సిఐ శివలింగం, ఎస్ఐ కాశీనాథ్, చిరాగ్‌పల్లి ఎస్ఐ రాజేందర్‌రెడ్డిలు తమ సిబ్బందితో పట్టణ సమీపంలోని పస్తాపూర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న తరుణంలో రెడ్ కలర్ పల్సర్ మోటర్ వాహనంపై ముగ్గురు వ్యక్తులు వస్తుండగా వారిని ఆపి విచారించగా మండలంలోని హోతి (బి) గ్రామానికి చెందిన ముస్తాక్ ఆహ్మద్, సిరిసిగి మహేష్, గాజుల పవన్‌రెడ్డిలుగా గుర్తించామన్నారు. జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నారని తేలిందన్నారు. పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో తాళాలు వేసిన ఇండ్లను ఎంచుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. గొటిగార్‌పల్లి గ్రామంతో పాటు ఈ నెల 5వ తారీఖున వెంకటేశ్వర కాలనీలో తాళం వేసిన ఇండ్లలో దొంగలించడానికి యత్నిస్తుండగా అదే సమయంలో కాలనీకి చెందిన సయ్యద్ ఆహ్మద్ తన ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో బజారుకు వెళుతుండగా అది గమనించిన ముస్తాక్ హుస్సేన్, సిరిసిగి మహేష్, గాజజుల పవన్‌రెడ్డిలు ఇంటి తాళాలను పగలకొట్టి బీరువాలోని బంగారు ఆభరణాలను దొంగతనం చేశారన్నారు. దొంగతనం చేసిన సొత్తును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపినట్లు డిఎస్‌పి వివరించారు. దొంగతనంం చేధించిన పోలీసులను డిఎస్‌పి ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డులను ప్రకటించారు. సమావేశంలో పట్టణ సిఐ శివలింగం,ఎస్ఐ కాశీనాథ్, హెడ్‌కానిస్టేబుల్ నర్సింలు, ఎం జైపాల్‌రెడ్డి, పి నర్సింలు, సయ్యద్ అస్లాం తదితరులు పాల్గొన్నారు.

ఖాజాపూర్‌లో దొంగల బీభత్సం

ఒకే రోజు మూడుచోట్ల చోరీలు

విచారణ జరుపుతున్న పోలీసులు

చిన్నశంకరంపేట, నవంబరు 8,ప్రభాతవార్త: ఒకేరోజు మూడు చోట్ల చోరీ చేసి దొంగలు భీభత్సం సృష్టించిన సంఘటన మండల పరిధి ఖాజాపూర్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం... గ్రామంలోని ఏపీజీవిబి మిని బ్యాంక్ (సిఎస్‌సి) సెంటర్‌ను గురువారం శేఖర్ మూసివేసి ఇంటికి వెళ్లాడు. ఉదయం సెంటర్‌ను తెరవడానికి వెళ్లగా దుకాణం తాళం పగులగొట్టి ఉండటం గమనించి పోలీసులకు సమాచారం అందించాడు. దుండగులు కౌంటర్‌లోని రూ.30వేల నగదు ఎత్తుకెళ్లారు. ఇదే గ్రామానికి లక్ష్మీ ఇంట్లో తులంన్నర బంగారం, 50 తులాల వెండి, రూ.10వేల నగదును ఎత్తుకెళ్లారు. అలాగే మల్లేషం ఇంట్లో రూ.18వేల రుపాయల నగదు, 10తులాల వెండిని ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఒకే రోజు రెండు ఇల్లు, ఒక దుకాణంలో దొంగలు చోరబడటంతో గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పక్కా ప్రణాళిక ప్రకారమే దుండగులు దోంగతనానికి పాల్పడ్డారని గ్రామస్తులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. క్లూస్ టీం ఆధారాలను సెకరించారు.

హైనా దాడిలో 42 గొర్రెలు మృతి

రూ. 2 లక్షల పైగా నష్టం

చిన్నకోడూరు, నవంబరు 8, ప్రభాతవార్త: మండల పరిధిలోని మాచాపూర్‌కు చెందిన మీసం మల్లయ్య వ్యవసాయ పొలం వద్ద పశువుల పాకలో గురువారం గొర్రెల మందను తోలి ఇంటికి వెళ్లాడు. శుక్రవారం ఉదయం గొర్రెల మంద దగ్గరికి వెళ్లి చూడగా 42 గొర్రెలు హైనా దాడిలో మృతి చెందాయి, దీంతో సుమారు రూ.2 లక్షల ఆస్థి నష్టం జరిగినట్లు బాధితుడు మీసం మల్లయ్య తెలిపారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపిపి కూర మాణిక్యరెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి బాధితున్ని పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితుడిని ప్రభుత్వ పరంగా ఆదుకోనేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఫారెస్టు అధికారులు బుచ్చయ్య, శ్రీకాంత్, మాజీ సర్పంచ్ గాజుల బాబు, బిఆర్‌ఎస్ నాయకులు ఎలేటి రాజారెడ్డి, సుంచు ఎల్లయ్య, త

ఆహార కల్తీ..రోగాలతో కుస్తీ

హైదరాబాద్, నవంబరు 8 ప్రభాతవార్త

ఇటీవల ఇద్దరు మిత్రులు ఒక రెస్టారెంట్‌కు వెళ్లి చికెన్ కర్రీ, రొట్టెలు ఆర్డర్ చేశారు. కొద్దిపేసటి త ర్వాత వెయిటర్ వాటిని తీసుకొచ్చాడు. అది తిం టుంటే కుళ్లిన వాసన వచ్చింది. ఇందేంటని అడిగి తే స్పందన లేదు. అధికారులకు ఫిర్యాదు చేద్దా మంటే ఎవరికి చెప్పాలో అవగాహన బోర్డులు లేవు. తిని రోగాలు తెచ్చుకోవడం కంటే తినకుం డా బిల్లు చెల్లించడం బెటర్ అని వచ్చేశారు. ఇది నగర శివారు ప్రాంతాల్లోనే కాదు..రాష్ట్ర రాజధాని గ్రేటర్ హైదరాబాద్‌లో పలు రెస్టారెంట్లలో ఇదే పరిస్థితి కనిపిస్తుంది.ఇక నగర శివారు మున్సి పాలిటీల ప్రాంతాల పరిధిలో తనిఖీలు చేసేవారే కనిపించడంలేదు.అయితే ఆహార నాణ్యతా ప్రమా ణాలు పాటించని వ్యాపారులపై జిహెచ్‌ఎంసి ఫుడ్‌సేఫ్టీ విభాగం అధికారులు సోమాజిగూడలోని ఒక రెస్టారెంట్‌లో తనిఖీలు నిర్వహించారు. ఇం దులో పుట్టగొడుగులు, నువ్వుల నూనె, పాల ప్యాకెట్ తదితర ఆహార ప్యాకెట్లు గడువు ముగిసి నట్లు తేల్చారు. బిర్యానీ తయారు చేసే ప్రాంతం లో నీరు నిలవడం, ప్రిజ్‌లో ఉన్న వస్తువులపై లేబుల్స్ సరిగా లేవని తేల్చారు. వంటగది కిటికీకి అమర్చిన మెష్‌లో పావురం రెట్టలు ఉండి దుర్వా సన వెదజల్లుతున్నట్లు నిర్ధారించారు.నగరంలో, శివారు ప్రాంతాల్లో విషజ్వరాలు విజృంభిస్తు నేపథ్యంలో..నగరంలో చిన్నవి పెద్దవి కలిసి సుమారు 25వేల వరకు హోటళ్లు ఉంటాయి. నగరంలో బిర్యానీ, మాంసాహారం ప్రపంచ వ్యా ప్తంగా పేరు గాంచాయి. వేలాదిగా ఉన్న హోటళ్ల లో రోజు లక్షలాది మంది భుజిస్తుంటారు. జిహె చ్‌ఎంసి పరిధిలోని 22 మంది ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు వారంలో 5 రోజులపాటైనా హోటళ్లు, మిఠాయి షాపులు, బేకరీలను తనికీలు చేసి ఆహార నాణ్యత పరిశీలించాల్సి ఉంటుంది. కానీ వారు కార్యాల యాల నుంచి కదలడం లేదన్న ఫిర్యాదులున్నా యి. తనిఖీలు లేకపోవడంతో ఎవరూ పట్టించుకో వడం లేదు. గతంలో జరిగిన తనిఖీ సమయంలో కుళ్లిన ఆహార పదార్థాలు, లేబుల్ లేని తినుబండా రాలు తయారు ప్రదేశాలను గుర్తించి తనిఖీచేపట్టా రు. కుళ్లిన ఆహార పదార్థాలతోపాటు తయారు చేసే ప్రదేశం ఆధ్వాన్నంగా ఉండడం చూసి నివ్వె రపోయారు. మారుతున్న జీవన శైలిలో భాగంగా తినే ఆహారంలో అనేక మార్పులొచ్చాయి. భుజిం చే ఆహారంలో కల్తీ పెరుగుతుండడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

అడ్డుకునే వారు లేదు..

నగరంలో ఆహార కల్తీ ఆందోళన కలిగిస్తోంది. జిహెచ్‌ఎంసి ఆరోగ్య విభాగం మామూళ్ల మత్తులో మునిగిపోవడంతో చివరకు చిన్నారులు తాగే పాలు, తినే చాక్లెట్ల నుంచి టీ ఫౌడర్ వరకు కల్తీ అధికమైంది. 10కేజీల టీ ఫౌడర్‌లో ఒక కేజీ ఐరన్ పొడి కలిపి విక్రయిస్తున్నారని సమాచారం. చాలా హోటళ్లలో కుళ్లిన మాంసం, పాడైన వస్తు వులతో వండి వారుస్తున్నారు. తనిఖీలు లేకపోవ డంతో లక్షలాది మంది నాణ్యత లేని ఆహారాన్నే తినాల్సి వస్తోంది. బల్దియా పరిధిలో సుమారు 22 మంది ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నా చాలా మంది ప్రధాన కార్యాలయాన్ని వదిలి క్షేత్రస్థాయికి రావ డం లేదనే విమర్శలు ఉన్నాయి. చిన్న హోటల్ నుంచి మొదలుకొని రెస్టారెంట్ల వరకు ఆహారం కల్తీ జరుగుతుంది. వంటల్లో నాణ్యమైనా మంచి నూనె వాడడం లేదు. కొన్నిసార్లు వాడిన నూనెను పదేపదే వాడడంతో విష పదార్థాలు తయారవుతు న్నాయి. తాజా కూరగాయలతో వంటలు చేయక పోవడం, బిర్యానీల్లో ఆకర్షించేలా రంగులను వాడుతున్నారు. నూడుల్స్ రుచిగా ఉండేలా కొన్ని పదార్థాలు కలుపుతుంటారు. ప్రతి ఆహార పదార్థా ల్లో కల్తీ చేసి విక్రయిస్తుంటారు. జాగ్రత్తగా గమ నించి కొనుగోలు చేయాలి. క్షేత్రస్థాయిలో నాసిర కం పదార్థాలు విక్రయిస్తున్నా పరిశీలించాల్సిన అధికారులు కానరావడం లేదు. నిబంధనల ప్రకా రం ప్రతి వస్తువుపై లేబుల్ ఉంచాలి. తయారీ తేదీ, అందులో కలిపే వస్తువులు, గడువు వివరా లు ఉండాలి. మార్కెట్లలో పలు రకాల అప్పాలు, పచ్చళ్లు, చిప్స్, కారం, బందో, పాపుడాలు, అప్ప డాలు, పచ్చళ్లు, చిన్న పిల్లలు తినే ప్యాకెట్లు అను మతులు లేకుండానే తయారు చేస్తున్నారు. శివా రు ప్రాంత జిల్లాల వారీగా ఆహార కల్తీ నిరోధక శాఖలను ఏర్పాట చేశారు. జిల్లాకు ఒక గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌తోపాటు ఫుడ్ సేఫ్టీ అధికారిని ని యమించారు. అధికారులు ఆహార భద్రత, పరి రక్షణ, ప్రమాణాలను పర్యవేక్షించాలి. వీరికి సహా యకులుగా జూనియర్ అసిస్టెంట్, ఇద్దరు ఆఫీస్ సబార్డినేటర్లను నియమించారు. అయినా వీరి ప ర్యవేక్షణ, తనిఖీలు, కేసుల నమోదులు కనిపిం చడంలేదు.

వ్యాధులకు మూలం..

నాణ్యతను అసలు పట్టించుకోవడం లేదు. మాంసాహార వంటకాలకు రంగు తెప్పించేందుకు నిషేధిత టర్‌ట్రాజెన్ అనే సింథటిక్ రసాయా నాన్ని కలుపుతున్నారు. అలాగే యూరియాతో పాలు తయారు చేస్తున్న వైనం వెలుగులోకి వచ్చా యి. అయినా నగర ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు దీన్ని పరి గణనలోకి తీసుకోలేదు. మిఠాయిల్లోనూ నాణ్యత ఉండడంలేదని గతంలో ఫిర్యాదులు, తనిఖీల్లో వెలుగులోకి వచ్చాయి. నాసిరకం వంట నూనెలు తయారవుతున్నాయి.అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారి వెలుగులోకి వచ్చినా పూర్తిగా నియంత్రించలేకపో తున్నారు. జిహెచ్‌ఎంసి ఉన్నతాధికారులు కనీస సమీక్ష చేయడం లేదు. బయటి ఆహారం తినడం లో చాలా రోగాలు వచ్చే అవకాశముంది. వీలైనం త వరకు తగ్గించుకుంటే మంచిది. ప్రస్తుతం చాలా మంది ఆర్డర్ పెట్టి ఫుడ్ ఇంటికి తెప్పించు కుంటున్నారు. వారు ప్రమాదకరమైన కవర్లలో ప్యాకింగ్ చేస్తున్నారు.మంచి నూనె వాడకపో వడం, వాడినా నూనెనే మళ్లీ వాడడంతో కడుపు నొప్పి వాంతులు, విరేచనాలు, బరువు పెరగడం, అజీర్ణం, బీపీ, మధుమేహం, శరీరంలో రోగని రోధకశక్తి తగ్గిపోవిడం, కాలేయ సంబంధిత వ్యా ధులు వస్తాయి. తర్వాత అది పచ్చకామెర్లకు దారి తీసి క్యాన్సర్ కూడా రావచ్చు. కవర్లలో టీ, కూర లు, బిర్యానీ పార్సిల్ తీసుకుపోతుంటారు. ఇది అత్యంత ప్రమాదకరం. క్యాన్సర్ వచ్చే అవకాశా లు అధికంగా ఉన్నాయని వైద్యులు,ముందుగా అనారోగ్య సమస్యలు తప్పవని పేర్కొంటున్నారు.

టీచర్ల యూనియన్ మండల మహాసభలు..

నిజాంపేట్, నవంబర్ 8, ప్రభాతవార్త

టిఎస్‌యూటిఎఫ్ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు ఎస్.పురు షోత్తం అధ్యక్షతన శుక్రవారం మండల మహాసభలు నిర్వహించా రు. ఈ సమావవేశంలో విఓటిటి ప్రధాన సంపాదకులు పాపన్న గారి మాణిక్‌రెడ్డి మాట్లాడుతూ క్యాష్ లెస్ ట్రీట్‌మెంట్ ఈహెచ్‌ఎస్ కార్డు ద్వారా ఉపాధ్యాయులందరికీ అందించాలని, పెండిగ్ 4 డీఏలను, పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేయా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కె.జయసింహారెడ్డి, జెడ్‌పిహెచ్‌ఎస్ కుత్బుల్లాపూర్ జిహెచ్‌ఎం కమల్‌సింగ్, టిఎస్‌యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి గొడుగు శ్రీనివాస్, టిఎస్‌యూటిఎఫ్ మండల కార్యకర్తలందరూ, ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో (2024-25) టిఎస్‌యూటిఎఫ్ కుత్బుల్లా పూర్ మం డల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎస్. అధ్యక్షులుగా పురు షోత్తం, ప్రధాన కార్యదర్శిగా కె.కుమారస్వామి, మహిళా ఉపాధ్య క్షులుగా ఎ.వసంత, ఉపాధ్యక్షులుగా కె.సుధాకర్, కోశాధికరిగా ఎస్.నరసింహులు, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా ఎమ్ సంతోష్‌ని ఎన్నుకున్నారు.

సిఎం సహాయనిధి పేదలకు వరం : కోలన్ హన్మత్‌రెడ్డి

నిజాంపేట్, నవంబర్ 8, ప్రభాతవార్త

సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరంమని కుత్బుల్లాపూర్ నియో జకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రె స్ పార్టీ కార్యలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసు పత్రులో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా యనిధి ద్వారా ముంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ.60,000 సీఎం సహాయనిధి నుండి సిఎం సహా యనిధి నుండి మంజూరు చేయించిన పత్రాలను శుక్రవారం కుత్బు ల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కోలన్ హన్మత్‌రెడ్డి మంజూరయిన పత్రాలను బాధిత కుటుంలు మల్లంపేట్ దుండిగల్ మున్సిపాలిటీ, 125,129 డివిజన్లకు చెందిన వాసులు యేసుదాస్ డేవిడ్, నర్సింహా, ప్రసాద్, పద్మినిలకు మంజూరి పత్రాలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్‌కు మార్, డా.అవిజె జేమ్స్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేకు శ్రీని వాస్, గడ్డం రాజేందర్‌రెడ్డి, డివిజన్ నాయకులు లాయక్, గణేష్, పెరికె శివ, పండరి, సోమన్నగారి శ్రీధర్‌రెడ్డి, రాధాకృష్ణ, పద్మ రావు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేపై సైబర్ నేరగాళ్ల కన్ను

-డిజిటల్‌గా పత్రాలు పంపాలంటూ మోసగించే యత్నం

-సర్వేపేరుతో ఫోన్‌కాల్స్, మెసేజ్‌లు,లింకులు పంపే అవకాశం

-ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సూచన



హైదరాబాద్, నవంబర్ 8,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రారంభించిన సమగ్ర కుటుంబ సర్వేపై సైబర్ నేరగాళ్ల కన్ను పడింది. ఆన్‌లైన్‌లో సర్వే, డిజిటల్‌గా కొన్ని పత్రాలు పంపాలంటూ నేరస్థులు మోసగించేం దుకు ప్రయత్నిస్తున్నారు. సర్వేలో భాగంగా కాల్ చేశామని, అడిగిన పత్రాలు ఇవ్వాలంటూ కాల్స్ వస్తున్నట్లు సైబర్‌క్రైమ్ పోలీసులు గుర్తించారు. ఈనేపథ్యంలో కుటుంబ వివరాల నమోదు ప్రక్రి య ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

ఇటీవల మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో భాగం గా నిర్వాసితులకు పరిహారం పేరుతో మోసగిం చేందుకు ప్రయత్నించారు. హైదరాబాద్‌లోని కొం దరికి ఏపీకే(ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ) ఫైళ్లు పంపించారు. ఇప్పుడు కుటుంబ సర్వేను అస్త్రం గా మార్చుకున్నారు. ఈ తరహా మోసాలపై ఇప్ప టివరకూ కేసులు నమోదవ్వకున్నా సర్వే పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు ఎట్టి పరిస్థి తుల్లో నమ్మొద్దని పోలీసులు ప్రచారం చేస్తున్నా రు. కుటుంబ సర్వేలో భాగంగా ప్రభుత్వ సిబ్బం ది నేరుగా ఇళ్లకు వచ్చి మాత్రమే వివరాలు నమో దు చేసుకుంటారు. ఎలాంటి పత్రాలు తీసుకోరు. పని ఒత్తిడి, వ్యాపారంతో తీరిక లేకుండా ఉండ డం, ఇతర ప్రాంతాల్లో పర్యటనల దృష్ట్యా సర్వే ఎప్పు డు పూర్తవుతుందోనని కొం దరు ఎదురు చూస్తుంటా రు. ఇలాంటి వారినే సైబర్ ముఠాలు లక్ష్యంగా చేసుకు నే అవకాశముంది.

ఒక వేళ అనుమానాస్పద లింకులపై క్లిక్ చేస్తే ...

నేరగాళ్లు కుటుంబ సర్వేలో భాగం గా కాల్ చేస్తున్నామని.. ఆధార్, పాన్ తదితర గుర్తింపు పత్రాలు పంపాలని లేక పోతే తాము పంపించే లింకును క్లిక్ చేసి వివరా లు నమోదు చేసుకోవాలని నమ్మిస్తారని పోలీసు లు చెబుతున్నారు. వాట్సా ప్‌కు వెబ్‌లింకులు, ఏపీకే ఫైల్ పంపిస్తారని.. గూగుల్ ప్లేస్టోర్, ఐస్టోర్‌లో లేని యాప్‌లనే ఏపీకే ఫైళ్ల ద్వారా పంపి స్తారని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. ఒకవేళ నిజమేనని నమ్మి వీటి ని క్లిక్ చేస్తే ప్రమా దకర యాప్‌లు డౌన్‌లోడ్ అవుతాయని తెలిపా రు. తద్వారా ఫోన్ పూర్తిగా నేరగాళ్ల ఆధీనంలోకి వెళ్లి ఫొటోలు, బ్యాంకు ఖా తా నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లి మనకు వచ్చే కాల్స్‌ను కూడా నేరస్థులు వినొ చ్చన్నారు. బ్యాంకు ఖాతా నుంచి డబ్బు కొట్టే యడం, వ్యక్తిగత ఫోటోలతో బెదిరింపులకు దిగ డం వంటివి జరుగుతాయన్నా రు. ఒక వేళ సర్వే పేరుతో వచ్చే అనుమానాస్పద లింకులపై క్లిక్ చేసినా.. మోసపోయినా వెంటనే ఫిర్యాదుచేయాలని సూచిస్తున్నారు.

సిబ్బంది ఎలాంటి పత్రాలు తీసుకోరు...

సర్వే సిబ్బంది నేరుగా ఇళ్లకే వచ్చి సమగ్ర వివరా లు నమోదు చేసుకుంటారు. ఆధార్, రేషన్, పాన్ కార్డులతో సహా ఎలాంటి ధ్రువీకరణ డాక్యు మెంట్లనూ తీసుకోరు.ఫొటోలు అడగరు.. కెమెరా తో ఎటువంటి సమాచారాన్ని చిత్రీకరించరు. ఆధార్ అనుసంధానం అంటూ మెషిన్లు తీసుకొచ్చి వేలిముద్రలు సేకరిస్తామంటే అసలు నమ్మొద్దు. ఎవరైనా ఫోన్ చేసి ఆయా వివరాలు అడిగితే మో సమని అలర్ట్ అవ్వాల్సిందే సర్వే పేరుతో వచ్చే అనుమానాస్పద లింకులపై క్లిక్ చేసినా, మోసపో యినా వెంటనే 1930టోల్‌ఫ్రీ నంబరును సంప్ర దించి కంప్లైంట్ చేయాలని తెలుపుతున్నారు.

నార్సింగి ఔటర్‌పై

బోల్తాపడ్డ ఇసుకలారీ

- ట్రాఫిక్‌జాంతో ఇబ్బందులు పడ్డ వాహనదారులు

నార్సింగి, నవంబర్ 8 ప్రభాతవార్త : అధిక లోడ్‌తో ఔటర్ రింగ్ రోడ్డుపై వెళ్తున్న ఇసుకలారీ టైర్ పగులడంతో బోల్తాపడింది. దీంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్‌జాం ఏర్పడింది. ఈ సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. తెలంగాణ పోలీసు అకాడమి నుంచి కోకాపేట్ వైపుకు వెళ్లే ఔటర్ రింగ్ రోడ్డుపై శుక్రవారం తెల్లవారు జామున ఇసుక లోడ్‌తో వెళ్తున్న లారీ టైర్ ఒక్కసారిగా పగిలిపోయింది. దీంతో వేగం అదుపు తప్పిన ఆ లారీ ఔటర్‌పైనే బోల్తాపడింది. ఈ సంఘటనతో ఔటర్‌పై వెళ్తున్న వాహనాలన్నీ ఆగిపోవడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జాం అయ్యింది. విషయం తెలుసుకున్న ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని లారీని ఔటర్ రింగ్ రోడ్డు పైనుంచి క్రేన్‌ల సహాయాంతో పక్కకు తొలగించారు. ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించంతో తృటి లో ప్రాణాపాయం నుంచి బయట పడ్డాడు. స్వల్ప గాయాలపాలయ్యాడు. నిత్యం ఔటర్‌పై అధిక లోడ్‌తో లారీలు, డిసిఎంలు దూసుకు పోతున్నా రవాణా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని, ఫలితంగానే ఇలాంటి ప్రమాదాలు తరుచూ జరుగుతున్నాయని స్థానికులు, వాహనదారులు పేర్కొన్నారు. మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే రవాణాశాఖ అధికారులు అధిక లోడ్‌తో వెళ్తున్న వాహనాలను తనిఖీలు చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయడుతున్నారు.

కొంపల్లిలో భారీగా డ్రగ్స్ స్వాధీనం..

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ ఎన్.కోటిరెడ్డి

పేట్ బషీరాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త

పదవ తరగతి ఫెయిల్ అయ్యాడు. జల్సాలకు అలవాటుపడ్డాడు. బేకరీలో పార్ట్‌టైం జాబ్ చేసుకుంటే చాలిచాలని డబ్బులతో విరక్తి చెందాడు. విలాసవంతమైన జీవనం కోసం పక్కదారీ పట్టాడు. ప్రభుత్వ నిషేదిత మాధక ద్రవ్యాలను ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకొని గుట్టుచప్పుడు కాకుండా అమ్మకాలు చేపడుతూ చివరకు పోలీసులుకు చిక్కి జైలుమెట్లు ఎక్కిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలను శుక్రవారం మేడ్చల్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి పేట్ బషీనాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. విశ్వసనీయంగా వచ్చిన సమాచారం మేరకు కొంపల్లిలో ఓ యువకుడు ఎండిఎంఎ డ్రగ్‌ను విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం అతడి వద్ద డ్రగ్స్ లభ్యం కావడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించారు. గుజరాత్ కు చెందిన గౌలాని ఆషీఫ్ (30) గత కొన్నాళ్ల కిందట నుండి తన కుటుంబ సభ్యుల తో కలిసి నగరానికి వలస వచ్చి కొంపల్లిలో ఉంటూ బేకరిలో పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కాగా కుటుంబ అవసరాలకు, జల్సాలకు డబ్బులు చాలకపోవడంతో మత్తు పదార్థాల వ్యాపారంలోకి దిగాడు. దీంతో ఎండిఎంఎ డ్రగ్స్ ను మహారాష్ట్ర, ముంబాయి నుండి దిగుమతి చేసుకొని స్థానికంగా ఆన్‌లైన్ ద్వారా కస్టమర్లతో అమ్మకాలు చేపడుతున్నారు. నిందితుడి వద్ద లభించిన 20 గ్రాముల ఎండీఎంఎ రూ.4లక్షల 40వేల విలువ డ్రగ్స్‌తో పాటు మరో ముగ్గురు కొనుగోలు చేసిన నిందితులను అదుపులోకి తీసుకొని ప్రధాన నిందితుడిని రిమాండ్‌కు తరలిం చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మేడ్చల్ అదనపు డీసీపీ పి.శోభన్‌కుమార్, ఏసీపీ రాములు, పేట్ బషీరాబాద్ సీఐ విజయవర్ధన్, ఎస్ఓటీ సీఐ ఆర్.శ్యామ్ సుందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఫ్లైఓవర్ నిర్మాణం పనులు వేగంతం చేసేందుకు చర్యలు : ఎంపి ఈటెల

కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో ఎంపీ ఈటెల రాజేందర్, బోర్డు అధ్యక్షులు నంజూన్ దీశ్వర్, సిఈఓ మధుకర్ నాయక్ తదితరులు

కంటోన్మెంట్,నవంబర్ 8 ప్రభాతవార్త: సికింద్రాబాద్ జెబిఎస్ నుంచి శామీర్‌పేట్ వరకు,ప్యారడైజ్ నుంచి కొంపల్లి వరకు చేపట్టనున్న ఫ్లై ఓవర్ నిర్మాణం పనులను వేగవం తం చేయాలని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ సూచించారు. శుక్రవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి సమావేశంలో పలు అంశాలపై చర్చించి 34 అంశాలపై చర్చించి బోర్డు ఆమోదం తెలిపింది. బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ ఎన్.వి. నంజూన్ దీశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బోర్డు సిఈఓ డి.మధుకర్ నాయక్ నామినేటెడ్ మెంబర్ జె.రామ క్రిష్ణ, డిప్యూటీ సిఈఓ విజయ్ కుమార్ బాలన్ నారాయర్‌లు పాల్గొని పలు ఎజెండాలపై చర్చించి తీర్మాణం చేశారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాలకు 60 మీటర్ల వెడల్పును తగ్గించాలని, ఫ్లైఓవర్ నిర్మాణాల్లో నష్టపోయే ఇండ్ల స్థలాల యజమానులకు, షాప్ యజమానులకు వంద శాతం నష్టపరిహారం చెల్లించాలని ఎంపీ ఈటెల రాజేందర్ బోర్డు దృష్టికి తెచ్చారు. రోడ్ల నిర్మాణాలకు నిధు లు వెంటనే విడుదల చేయాలని, రైల్వే లైన్ దగ్గర జంక్షన్ రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, వాటిని వెంటనే మరమ్మత్తు చేపట్టాల న్నారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాల వల్ల రూ.330 కోట్ల విలువ చేసే రక్షణ శాఖ కంటోన్మెంట్ భూములను రాష్ట్ర ప్రభుత్వం తీసు కుంటుందని, దానికి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వబోతుంది. ఆ డబ్బును కేంద్ర ప్రభుత్వ ఖాతాలో జమ చేయకుండా కాలయా పన చేయకూడదన్నారు. కంటోన్మెంట్‌లో జమ చేస్తే అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతాయన్నారు. కంటోన్మెంట్‌లో మంచినీటి సమస్య పరిష్కారానికి ఈ నెల 13వ తేదీన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని బోర్డు సభ్యుడు రామక్రిష్ణ తెలిపారు. మంచినీటి సమస్యపై ఎలాంటి సమస్యలు ఉన్నా ఈ నెల 12వ తేదీలోపు ఆయా బస్తీలు, కాలనీల వాసులు ఫిర్యాదు చేయాలన్నారు. కంటోన్మెంట్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి 40 కోట్లు రావాల్సి ఉందన్నారు.

మందుపార్టీలకు అనుమతి తప్పనిసరి

-ఫంక్షన్‌హాల్స్,ఫాంహౌజ్‌లకు ఎక్సైజ్‌శాఖ హెచ్చరిక

హైదరాబాద్, నవంబర్ 11,ప్రభాతవార్త: కోట్ల ఖర్చు చేసి ఫామ్ హౌస్‌లు, కన్వెషన్లు, బంకెట్ హల్స్, క్లబ్‌ల నిర్మాణాలు చేపడుతా రు. రూ. లక్షలు ఖర్చు చేసి విందులు వినోదాలు చేసుకుంటారు. చేసుకుంటున్న ఫంక్షన్లకు బంధువులు సన్నిహితులను పిలుచు కుంటారు. వచ్చిన వారందారికి కడుపునిండా భోజనాలు, సుక్కా, ముక్కాలు ఏర్పాటు చేస్తారు.ఫంక్షన్స్ హల్స్ నుంచి డేకరేషన్ వరకు ఎంతో ఖర్చులు పెడుతారు కాని.. ఫంక్షన్లలో మద్యం వినియోగానికి ఎక్సైజ్‌శాఖ నుంచి మాత్రం అనుమతులు తీసుకోకుండా తనిఖీల్లో పట్టుబడుతూ పరువు మర్యాదాలకు భంగం వాటిల్లే పనులు చేస్తున్నారు. నిర్వహకులకు తెలియక పోయిన కనీసం ఫంక్షన్ హాల్ నిర్వాహకులు కూడ పప్పులో కాలేస్తూ ఎక్సైజ్ శాఖ వేసే జరిమా నాలకు నోటీసులు అందుకుంటున్నారు. హైదారాబాద్ రంగారెడ్డి ల్లోని శివారు ప్రాంతాల్లో వందల కొద్ది బంకేట్ హల్స్, కన్వేష న్లు, క్లబ్ హౌజులు, ఫామ్ హౌస్ లు, ఫంక్షన్ హాల్స్ ఉన్నాయి. వీటిల్లో నిత్యం ఏదో పార్టీ జరుగుతుంది. మద్యం పార్టీ జరుగుతు న్నప్పుడు ఎక్సైజ్‌శాఖ నుంచి అనుమతి తీసుకోవాలని అధికారులు ఎన్నిమార్లు చెప్పిన అందరు పెడ చేవిన పెడుతున్నారు. ఈనేప థ్యంలో ఫామ్ హౌస్ లు ఫంక్షన్ హాల్స్ , క్లబ్ హౌజులు, కన్వేష న్లు, రీసాట్స్‌లల్లో మద్యం పార్టీ నిర్వహించాలని అనుంటే ఎక్సైజ్ నుంచి తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. లేని పక్షంలో ఫంక్షన్ హాల్ నిర్వాహకులపై కేసు లు నమోదు చేయడం, జరిమానాలు విధించడంతో పాటు ఫంక్షన్ హాల్స్‌ను బ్లాక్ లిస్టులో పెడుతామని హెచ్చరిస్తున్నారు.

18ఏళ్లు నిండితే ఓటరుగా నమోదు చేసుకోవాలి



వివిధ పార్టీల సమావేశంలో మాట్లాడుతున్న అబ్జర్వర్ అహ్మద్ నదీమ్ తదితరులు

-ఓటరు జాబితాలో సవరణలకు ఈనెల 28వరకు అవకాశం

-నేడు,రేపు అన్ని బూత్‌లలో ప్రత్యేక క్యాంపెయిన్

-తప్పులు జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలి

-హైదరాబాద్ -రంగారెడ్డి జిల్లా రోల్ అబ్జర్వర్ అహ్మద్ నదీమ్

హైదరాబాద్ నవంబర్ 8 ప్రభాతవార్త: తప్పులేని ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలని హైదరాబాద్ -రంగా రెడ్డి జిల్లాల ఓటరు జాబితా పరిశీలకులు,రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మ ద్ నదీం అన్నారు.ఈమేరకు శుక్రవారం సాయ త్రం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో ఓట రు జాబితా తయారు పై పలు రాజకీయ పార్టీల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటరు జాబితా ప్రధాన భూమిక ఉంటుందన్నారు. ప్రతి సంవత్సరంలాగానే ఈఏడాది సైతం ఓటరు జాబి తాలో తప్పుల సవరణ కు అవకాశం కల్పించా రన్నారు. ఆజాబితాలో క్లెయిమ్ అండ్ అబ్సెక్షన్ అక్టోబర్ 29నుండి నవంబర్ 28 వరకు అవకాశం ఉందన్నారు. అలాగే 9.10 తేదీల్లో ప్రత్యేక క్యాంపెయిన్ ఉంటుందన్నారు. డిసెంబర్24 న క్లెయిమ్ అండ్ అబ్జెక్షన్ పరిష్కారం చేస్తారని తెలి పారు. అలాగే తుది ఓటరు జాబితాను జనవ రి6న విడుదల చేస్తారని పేర్కొన్నారు. కావున ఓటరుజాబితాపై అనుమానాలు, అపోహలు లేకుండా పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు. శని,ఆదివారాల్లో జరిగే క్యాంపెయిన్‌లో ఓటరుజాబితాలో తమ పెరుందో లేదో తెలుసుకునేందుకు బూత్ లెవెల్ అధికారి బూత్ వద్ద ఉదయం 10.30 గంటల నుండి. సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. ఈవిషయంపై ఈఆర్‌వోలు, ఏఆర్‌వోలు క్షేత్రస్థాయిలో ర్యటించి బూత్‌స్థాయి అధికారులపై పర్యవేక్షణ చేయాలన్నారు. రాజకీ య పార్టీ ప్రతినిధులు కూడా బూత్ స్థాయి ఏజెం ట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగేజనవరి 1, 2025 తేది నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవచ్చునని అన్నారు అందు కు కాలేజీ లలో ఓటరు నమోదు కు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, అడిష నల్ కమిషనర్ అలివెలు మంగతాయారు కాంగ్రెస్ పార్టీ తరపున నాగర్ కర్నూల్ ఏం పి మల్లు రవి, ఎం ఐ ఎం ఐ పార్టీ తరుపున చార్మినార్ ఎమ్మెల్యే జుల్ఫీకర్ అలి, బి జేపీ పార్టీ తరపున మాజీ మంత్రి .మర్రి శశిధర్ రెడ్డి,


నూతన కార్యవర్గం

ఆర్యవైశ్య సంఘం మండల కార్యవర్గం ఎన్నిక

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా చంద్రశేఖర్, నాగరాజు

కొమురవెల్లి, నవంబరు 8, ప్రభాతవార్త : ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా ఉప్పల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా అంబటి నాగరాజు, కార్యదర్శిగా చింతకింది మల్లయ్య, యూత్ అధ్యక్షుడిగా అంబటిపల్లి ఈశ్వర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉప్పల చంద్రశేఖర్ అంబటి నాగరాజు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషిచేస్తామన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పేదలను ఆదుకోవడానికి సేవా కార్యక్రమాలు చేపడుతామని చెప్పారు. ఆర్యవైశ్య సంఘాన్ని మరింత పటిష్టం చేస్తూ హక్కుల సాధనకు కృషి చేస్తామని తెలిపారు. తమపై నమ్మకం ఉంచి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఆర్యవైశ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

బీడీ కార్మిక సంఘం మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

మహాసభ కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

చేర్యాల, నవంబరు 8, ప్రభాతవార్త : ఈనెల 10న సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో జరిగే ఏఐటీయూసీ బీడీ కార్మిక సంఘం మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ తెలిపారు. శుక్రవారం చేర్యాల పట్టణంలో బీడీ కార్మిక సంఘం రెండవ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ ఏఐటీయూసి పోరాటాల ఫలితంగా కార్మికులు ఎన్నో హక్కులను సాధించుకోవడం జరిగిందన్నారు. మహాసభలో బీడీ కార్మిక సమస్యలపై భవిష్యత్తులో కార్మిక ఉద్యమానికి పలు తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ మహాసభలకు బీడీ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అందె అశోక్, ఈరి భూమయ్య, బండారి సిద్దయ్య, బంగారు ప్రేమ్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మాహా ధర్నాకు తరలిన హుస్నాబాద్ మాలలు


పాదయాత్రకు స్వాగతం పలుకుతున్న మాలలు

హుస్నాబాద్ రూరల్, నవంబరు 7, ప్రభాతవార్త : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాలల మహాపాద యాత్ర శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తి మండలానికి చేరుకున్న సందర్భంగా ఈ యాత్రను విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి మాలలు, మాల ఉపకులాల ప్రజలు పెద్దఎత్తున తరలివెళ్లి సంఘీభావం తెలిపారు. పాదయాత్రకు తరలి వెళ్లిన వారిలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు, నియోజకవర్గ కన్వినర్ ఆరె కిశోర్, మీడియా సెల్ కన్వినర్ జాల శ్రీనివాస్, నాయకులు బురుగు కిష్టస్వామి, బాలయ్య, రాజు, సుమణ్, రాములు, రమేష్, రాజ్‌కుమార్, రాజశేఖర్, మురళి తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

మిరుదొడ్డి, నవంబరు 8, ప్రభాతవార్త : రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్ముకొని మద్దతు ధరను పొందాలని కాంగ్రెస్ వారియర్స్ జిల్లా అధ్యక్షులు గజబీంకర్ అశోక్ అన్నారు. శుక్రవారం అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని నగరంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధానయం కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ చైర్మన్ కైలాసంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆశోక్ మాట్లాడుతూ రైతులు దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపొవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సిఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అందే రాజిరెడ్డి, ఉత్తం నరేష్‌తో పాటు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

రైతులు జీవరసాయన ఎరువులను వాడాలి

కొండపాక, నవంబరు 8, ప్రభాతవార్త : రైతులు పంటలు వేసుకునేటప్పుడు తప్పనిసరిగా జీవరసాయన ఏరువులను వాడి నేలలోఉన్న ఎరువులను పంటలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఎరువాక శాస్త్రవేత్త డాక్టర్ పల్లవి అన్నారు. శుక్రవారం కుకునూరుపల్లి మండల పరిధిలోని చిన్నకిష్టాపూర్‌లో మండల వ్యవసాయ అధికారి గోవింద రాజుతో కలిసి వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ వరి పంట పిఎస్‌బి వాడడంవల్ల నేలలో ఉన్న భాస్వరం ఏరువును కరిగించి మొక్క వేళ్లకు అందేలా చేస్తుందని తెలిపారు. దీవ వలన రైతులకు దుక్కి మందు ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. అదే విధంగా రైతు కమ్మిలి మల్లేశం పండిస్తున్న అతిసన్న రకం వరి గింజ అర్ఎన్ఆర్ 31479 పంటను పరిశీలించి ఈ రకం తినడానికి చాలా బాగుంటుందన్నారు. మార్కెట్‌లో ఈ రకానికి చాలా డిమాండ్ ఉందన్నారు. ఈ రకం చిరు సంచి రూపంలో తోర్నాల పరిశోధన కేంద్రంలో లభిస్తుందని వివరించారు. కార్యక్రమంలో కృష్ణమూర్తి, గ్రామానికి చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నకిష్టాపూర్‌లో వరి పంటను పరిశీలిస్తున్న ఎరువాక శాస్త్రవేత్త పల్లవి

హుస్నాబాద్ మెడికల్ షాపుల్లో మాయాజాలం..!?

డాక్టర్ల ప్రిస్క్రిప్షన్‌లు లేకుండానే గర్భనిరోధక మాత్రల విక్రయాలు.. ఆధారాలతో పట్టుకున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్

హుస్నాబాద్ రూరల్, నవంబరు 7, ప్రభాతవార్త

హుస్నాబాద్‌లోని కొన్ని మెడికల్ షాపుల్లో మాయాజాలం సాగుతోంది. నిబంధనల ప్రకారం డాక్టర్లు రాసిన ప్రిస్క్రిప్షన్‌లు లేకుండా మందులు అమ్మవద్దనే నిబంధన ఉన్నా నిర్వాహకులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే వారం రోజుల క్రితం హుస్నాబాద్ ప్రాంతంలో ఒక మహిళ గర్భం తొలగించుకునేందుకు గర్భనిరోధక మాత్రలు వేసుకోవడంతో తీవ్ర రక్తస్రావమై వరంగల్‌లోని ఎంజిఎమ్ ఆసుపత్రిలో చేరిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అయితే ఈ మాత్రలు ఎక్కడి నుండి వచ్చాయి ? దీంతో శుక్రవారం సిద్దిపేట డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వినయ్ సుష్మ హుస్నాబాద్‌లోని మెడికల్ షాపులలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పట్టణంలోని కొన్ని మెడికల్‌షాపుల్లో గర్భనిరోదక మాత్రలు అమ్ముతున్నట్లు ఆధారాలతో సహా దొరికినట్లు తెలుస్తోంది. అయితే ఇక్కడ గర్భనిరోధక మాత్రలు అమ్ముతున్నారా అని తెలుసుకునేందుకు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ స్వయంగా మందుల పేర్లను ఒక చీటీలో రాసి వేరే వ్యక్తులను మెడికల్ షాపుల్లోకి పంపించి మందులు విక్రయిస్తుండగానే పట్టుకున్నట్లు సమాచారం. పట్టుబడిన మెడికల్‌షాపుల యాజమాన్యాలకు మాత్రలు ఎక్కడి నుండి వచ్చాయి ? వాటికి సంబంధించిన బిల్లులు, ఈ మాత్రలను ఎంత మందికి విక్రయించారు ? విక్రయించిన వారి పేర్లు, ఎంతకు విక్రయించారనే విషయాలు వారం రోజుల్లో తెలియజేయాలని నోటీసులు ఇచ్చినట్లు తెలిసింది. ఇదిలా ఉంటే గర్భనిరోధక మాత్రల ధర కేవలం రూ.300 నుండి రూ. 400 వరకు కంపెనీలనుబట్టి ఉంటుందని, అవే మాత్రలను ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయించేందుకు మెడికల్‌షాపుల నిర్వాహకులు ఆర్ఎంపిలతో కుమ్మక్కై రూ.1200 నుండి రూ. 1500 వరకు వసూలు చేసుకుంటున్నారని తెలుస్తోంది. ఈ విషయంలో ఔషధ నియంత్రణ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

కాగా నిబంధనలు అతిక్రమించి మందులను విక్రయిస్తున్న మెడికల్ షాపుల వివరాలు వెల్లడి చేయాలని, అదేవిధంగా ఏయే షాపు లపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో అధికారులు ప్రకటించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.


ఒక మెడికల్ షాపులో తనిఖీలు నిర్వహిస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్

ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే

రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా చూడాలి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి హరిచందన

కొమురవెల్లి, నవంబరు 8, ప్రభాతవార్త :

మండల పరిధిలోని మర్రి ముస్తాలా గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి హరిచందన, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వరి ధాన్యం తేమ శాతంను, కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు టార్పాలిన్ కవర్లు, ప్యాడి క్లీనర్లు, గన్ని బ్యాగులను పరిశీలించి మాట్లాడారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి మిల్లులకు పింపించి త్వరగా రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. అకాల వర్షం పడితే ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లు సిద్దంగా ఉంచాలన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు తాగునీటి సౌకర్యం కల్పించడంతోపాటు ఇతర ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ఆమె వెంట డిఆర్‌డిఎ పిడి, ఇతర అధికారులు ఉన్నారు.

పాఠశాల అభివృద్ధికి ప్రవాస భారతీయుల సేవలు ప్రశంసనీయం : ఎమ్మెల్యే మహీపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, నవంబరు 8, ప్రభాతవార్త:

తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం ప్రవాస భారతీయుల సంపూర్ణ సహకారం అందించడం ప్రశంసనీయమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణానికి చెందిన ప్రవాస భారతీయులు ఆనంద్‌గౌడ్, వెంకటేష్ గౌడ్‌లు అన్నదమ్ములు. గత 30 సంవత్సరాలుగా అమెరికాలో నివసిస్తూ, తాము చదువుకున్న పటాన్‌చెరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వ్యాసరచన , ఉపన్యాస పోటీల విజేతల బహుమతుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధికి ఆనంద్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్‌లు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. గత మూడు సంవత్సరాలుగా పాఠశాలలో వృత్తి నైపుణ్య శిక్షకురాలు, ప్రత్యేక ఉపాధ్యాయురాలు, స్కావేంజర్లకు సంబంధించిన జీతభత్యాలు అందించడంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేందుకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులోనూ పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని ఆయన వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్పందన, ప్రవాస భారతీయులు వెంకటేష్‌గౌడ్, ఆనంద్‌గౌడ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనర్సింహస్వామి వారి కళ్యాణం

చిన్నశంకరంపేట, నవంబరు 8, ప్రభాతవార్త: పట్టణంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయ వార్షికోత్సవాలను శుక్రవారం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. గణపతి పూజ, కుంకుమార్చన వంటి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి వారి కళ్యాణం జరుపుతున్న భక్తులు

కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరగాలి : తహసీల్దార్

నర్సాపూర్ రూరల్, నవంబరు 8, ప్రభాతవార్త: ధాన్యం కొనుగోళ్ళు సజావుగా జరపాలని నర్సాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా చూడాలన్నారు. సన్నరకం ధాన్యం కింద ఏ రకం ధాన్యాన్ని పరిగణిస్తున్నామనే అంశంపై రైతులకు తెలిసేలా విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలన్నారు. సన్నరకం ధాన్యంపై ప్రకటించిన 500 బోనస్ అర్హులైన ప్రతి రైతుకు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సన్నరకం, దోడ్డు రకం ధాన్యం కొనుగోలుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించామని తెలిపారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం తరలించేలా అవసరమైన వాహనాలు సన్నద్ధం చేశామన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గౌరీ శంకర్, కొనుగోలు కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్

షాద్‌నగర్, నవంబరు 8 ప్రభాతవార్త,: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్ సూచించారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ గురుకుల డిగ్రీ, పీజీ కళాశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉన్న మౌళిక సదుపాయాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను డిగ్రీ మొదటి సంవత్సరం నుండే పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు.

మహిళల పట్ల గౌరవప్రదంగా మెలగాలి

మేడ్చల్, నవంబరు 8, ప్రభాతవార్త : ట్రాఫిక్ నియామాలను పాటించి వాహనాలను నడిపించాలని, మహిళల రక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని నార్కోటిక్స్ డిసిపి సీతారాం అన్నారు. మేడ్చల్ మండలంలోని కండ్లకోయలో గల సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్‌లో పోలీసులు ట్రాఫిక్ రూల్స్ అండ్ ఉమెన్ సేఫ్టీ పై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ మహిళల పట్ల ప్రతి ఒక్కరు గౌరవ ప్రదంగా ఉండి, వారిని గౌరవించాలని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నిబందనలు పాటించి ప్రమాదాల నివారణకు పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్స్ ఎసిపి హరిచంద్రారెడ్డి, సుబ్బరామిరెడ్డి, అడిషనల్ డిసిపి పురుషోత్తం, మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్‌రెడ్డి, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల పాలిట వరం సిఎం రిలీఫ్‌ఫండ్,

తలకొండపల్లి, నవంబరు 8 ప్రభాతవార్త : బిర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ టి.చంద్రశేఖర్‌రెడ్డి రాష్ట్రంలో దేశంలో ఎక్కడ లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోగానో తోడ్పాటునందిస్తుందని బిఆర్ఎస్ పార్టీ తలకొండపల్లి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ టి.చంద్ర శేఖర్ రెడ్డి అన్నారు ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గారి సహకారముతో వచ్చినటువంటి చెక్ బుధవారం బాధితుని కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కును పంపిణీ చేశారు కొంత కాలం క్రిందట అనారోగ్యముతో ఆసుపత్రి లో చేరి చికిత్స పొందిన గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన దేరంగుల హర్షవర్ధన్(9) దిలీళినీ కి అప్లై చేయడం జరిగింది ఈరోజు బాధితుని తండ్రి దేరంగుల రమేష్ కి 32500/రూపాయల చెక్కును అందివ్వడం జరిగింది.

సమగ్ర సర్వేను విజయవంతం చేయాలి

- ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలి
- ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి హరిచందన

గజ్వేల్, నవంబరు 8 (ప్రభాతవార్త):

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా శుక్రవారం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేకాధికారి హరిచందన ఐఏఎస్ సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరితో కలిసి గజ్వేల్ పట్టణంలోని 20వ వార్డులో ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా హరిచందన మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరిగి యజమాని పేరుతో స్టిక్కర్ వేస్తున్నారని, ఈ రోజు సాయంత్రం వరకు వంద స్టిక్కరింగ్ పూర్తవుతుందన్నారు. స్టిక్కరింగ్ తర్వాత ప్రభుత్వం సూచించిన ఫార్మట్‌లో సామాజిక, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల సమాచారాన్ని ఎన్యుమరేటర్లు సేకరిస్తారని తెలిపారు. ఈ వివరాల సేకరణ వల్ల ప్రజలకు ఏమి అవసరమో ప్రభుత్వం గుర్తించి సంక్షేమ పథకాలను మరింత సమర్ధవంతంగా రూపొందించడానికి పనికివస్తుందని, ఈ విషయాన్ని గమనించి ప్రజలు ప్రజలు తమ వద్ద ఆధార్, రేషన్‌కార్డు తదితర పత్రాలతో పాటు ఇతర వివరాలను దగ్గర ఉంచుకొని సర్వే కోసం మీ ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు అందించి సర్వే కార్యక్రమం విజయవంతం చేయడంలో ప్రభుత్వానికి సహకరించాలన్నారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి మాట్లాడుతూ జిల్లాలో 3 లక్షల 45,230 కుటుంబాలు ఉన్నాయని ఈ సర్వేలో 2032 మంది ఎన్యుమరేటర్లు, 240 మంది సూపర్వైజర్లను నియమించామని, ఇంటింటి స్టిక్కరింగ్ దాదాపు పూర్తి కావచ్చిందని తెలిపారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను ప్రజలకు ముందస్తుగా వివరించి వారి పూర్తి వివరాలను స్వచ్ఛందంగా ఎన్యుమరేటర్లకు అందించేలా అధికారులు ఎన్యుమరేటర్లకు దిశా నిర్దేశం చేయాలన్నారు. సమాచార సేకరణలో ఎలాంటి కాంప్రమైజ్ లేకుండా ప్రజలను ఒప్పించి సంపూర్ణంగా సేకరించాలని, ఎలాంటి సందేహాలు ఉన్న మాస్టర్ ట్రైనర్లు మరియు జిల్లా అధికారులను తెలుసుకొని ప్రజలకు వివరించాలన్నారు. ప్రత్యేకాధికారులు ఈ కార్యక్రమాన్ని సీరియస్‌గా మానిటరింగ్ చేయాలని, సేకరించిన డాటాను జాగ్రత్తగా ఆన్ లైన్‌లో పొందుపర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి అబ్దుల్ హమీద్, సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్ ఆర్డీవోలు సదానందం, రాంమూర్తి, చంద్రకళతో పాటు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య, తహసీల్దార్ శ్రావణ్, ఎన్యుమరేటర్ సూపర్‌వైజర్, మెప్మా సీవో సరిత పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి హరిచందన, జిల్లా కలెక్టర్ మనుచౌదరి

జెఎసికి ప్రజలే ఊపిరి

చైర్మన్ రామగళ్ల పరమేశ్వర్

చేర్యాల, నవంబరు 8, ప్రభాతవార్త : జెఎసికి ప్రజలే ఊతం ఊపిరని జెఎసి చైర్మన్ డా. రామగళ్ల పరమేశ్వర్ అన్నారు. శుక్రవారం జేఏసి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అనుబంధ కమిటీల సమన్వయకర్తలు ప్రజలతో మమేకమై రెవెన్యూ డివిజన్ ప్రాధాన్యతను వివరించాలన్నారు. అనంతరం కమిటీలను ప్రకటించారు. సోషల్‌మీడియా కమిటి కో-ఆర్డినేటర్లుగా దాసరి శ్రీకాంత్, కర్క తిరుపతిరెడ్డి, బంగారు ప్రేమ్‌కుమార్ ,ప్రైవేట్ విద్యాసంస్థల సమన్వయకర్తలుగా మన్నే సత్యవర్ధన్, గోపు ఆరోగ్యరెడ్డి, తౌట రామాంజనేయులు, మట్ట దేవేందర్‌రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల కో-ఆర్డినేటర్లుగా అంబటి అంజయ్యగౌడ్, ఎండి.బహురుద్దీన్‌ఖాన్, అడ్వకేట్లు కో-ఆర్డినేటర్లుగా భూమిగారి మనోహర్, ఆరేళ్ల వీరమల్లయ్య, పొన్నం సురేష్ కృష్ణ, రైతు సమన్వయకర్తలుగా మెరుగు కృష్ణ, వెలుగల శ్రీనివాస్, కత్తుల భాస్కర్‌రెడ్డి, ఇర్రి రాంరెడ్డి, కవులు కళాకారుల సమన్వయకర్తలుగా ఎం.ఆర్.మూర్తి వి.ప్రభాకర్, క్రాంతి కృష్ణ, ఐలయ్య, రాంరెడ్డి, పర్వతం చంద్రయ్యలను ప్రకటించారు. ఈ సమావేశంలో రాజకీయ సంప్రదింపుల కమిటీ సమన్వయకర్త అంకుగారి శశిధర్‌రెడ్డి, కో-కన్వీనర్ ఒగ్గురాజు, విద్యార్థి, యువజన సంఘాల కో-కన్వీనర్ రామగళ్ల నరేష్, జేఏసి నాయకులు నర్ర మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటేషన్‌పై శానిటరీ ఇన్‌స్పెక్టర్ బదిలీ

సిద్దిపేట అర్బన్, నవంబరు 8, ప్రభాతవార్త : సిద్దిపేట మున్సిపల్‌లో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎన్.వనితను కరీంనగర్ కార్పొరేషన్‌కు డిప్యూటేషన్‌పై పంపారు. ఎన్.వనితను కరీంనగర్ కార్పొరేషన్‌కు డిప్యూటేషన్‌పై పంపుతూ జాయింట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు.

పేద ఆడపడుచుకు పుస్తెలు, మెట్టెల పంపిణీ

మర్కుక్, నవంబరు 8 (ప్రభాతవార్త): మండల కేంద్రానికి చెందిన సుర్వి విజయ, భద్రయ్య దంపతుల కూతురు కీర్తన వివాహానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి సహకారంతో పుస్తెలు, మెట్టెలను గ్రామ నాయకుడు రాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబానికి సహకరించాలని కోరిన వెంటనే కరుణాకర్‌రెడ్డి స్పందించినందుకు వారు ధన్యవాదాలు తెలిపారు.

లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

కొండపాక, నవంబరు 8, ప్రభాతవార్త : కొండపాక మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లిలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం బిఆర్ఎస్ నాయకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సున్నం పోశవ్వ, చిలుముల కొండవ్వ, సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మల్లమారి రవీందర్, మాజీ అత్మ కమిటీ సభ్యులు సున్నం భాస్కర్, నాయకులు కాశిరెడ్డి మైపాల్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వంగ శ్రీనివాస్, వార్డు సభ్యులు సాధుపల్లి కనకసేన గౌడ్, సాధుపల్లి నర్సింలు, పిట్ల రాములు, మార్క పాండు, సున్నం కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

చిన్నకోడూరు, నవంబరు 8, ప్రభాతవార్త : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చిన్నకోడూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ అన్నారు. చిన్నకోడూరు ప్రభుత్వం జూనియర్ కళాశాలలో శుక్రవారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల అవరణలో ఉన్న పిచ్చి మొక్కలను చెత్తచెదారాన్ని తొలిగించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యం ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామం అధికారి వెంకటకృష్ణ, ఆధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

టిఎన్‌జివో జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్

కళాశాలలో క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహిస్తున్న దృశ్యం

చిన్నకోడూరు, నవంబరు 8, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా నిలుస్తున్నాయని.. ఇందుకు రామంచ ప్రాథమిక పాఠశాల నిదర్శమని టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్ అన్నారు. మండల పరిధిలోని రామంచ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు 140 వాటర్ బాటిల్స్ పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చిన్నతనం నుంచి క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఉపాధ్యాయులు సురేష్‌కుమార్ సహకారంతో పాఠశాలలో ఎన్నో సమస్యలు పరిష్కారం అయ్యాయని తెలిపారు. పాఠశాలలో ఎవైనా సమస్యలు ఉంటే పరిష్కారాని తమ వంతు సహకార

Main-IV(MDK)-NOV 8:Main-IV(MDK)-NOV 8.qxd 11/8/2024 9:17 AM Page 1

పాఠశాలను సందర్శించిన డిఈఓ వెంకటేశ్వర్లు

వాసర్ పాఠశాలను పరిశీలిస్తున్న డిఈఓ వెంకటేశ్వర్లు

సిర్గాపూర్, నవంబరు 8, ప్రభాతవార్త: మండల పరిధిలోని వాసర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను శుక్రవారం జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. పాఠశాలలోని ఉపాధ్యాయ, విద్యార్థుల హాజరు పట్టికలను, రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు అందచేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు డిఈఓ పలు సూచనలు చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అందుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను డిఈఓ ప్రత్యేకంగా పరిశీలించారు. సర్వేలో 54 ప్రశ్నల వివరాలు ఇంటి యజమానుల నుండి సేకరించాలని ఎన్యూమరేటర్లకు సూచిస్తూ అందుకు కుటుంబ సభ్యులు తమ వంతు సహకరించాలన్నారు. పకడ్బందీగా సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.

కులగణన సర్వేకు అందరూ సహకరించాలి

కులగణన సర్వేలో పాల్గొన్న అధికారులు

కంగ్టి, నవంబరు 8 ప్రభాతవార్త: ప్రభుత్వం నిర్వహిస్తుననకులగణన సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని మండల ప్రత్యేక అధికారి నూతన్ కుమార్ తెలిపారు. శుక్రవారం కంగ్టి మండల పరిధిలోని రాజారాం తండా, జంగిలో ఎంపిడిఓ సత్తయ్యతో కలిసి సర్వే నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేకు గ్రామస్తులు అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ, ఉపాధ్యాయురాలు సరస్వతి, పంచాయతీ కార్యదర్శి పవర్ రాజు, పంచాయతీ కార్మికులు లక్ష్మన్, తండా వాసులు, రవి, గణేష్ తదితరులు ఉన్నారు.

ఓటు హక్కును విధిగా నమోదు చేసుకోవాలి

మనూర్, నవంబరు 8, ప్రభాతవార్త: అర్హత కల్గిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేసుకునేలా బిఎల్ఓలు అవగాహన కల్పించాలని తహసీల్దార్ వెంకటస్వామి సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన మనూర్‌లోని ఇందిరా క్రాంతి పథకం (ఐకెపి) కార్యాలయంలో బిఎల్ఓలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటస్వామి మాట్లాడుతూ రానున్న రెండు రోజులు గ్రామాలలో పకడ్బందీగా పోలింగ్ బూత్ కేంద్రాల వద్ద ప్రత్యేక సమ్మరీ కార్యక్రమం నిర్వహించాలని బిఎల్ఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ రామచందర్, శంకర్‌రెడ్డి, ఖాజా మొయినోద్దీన్, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి సాయం

కొల్చారం, నవంబరు 8 ప్రభాతవార్త: కొల్చారం మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలో గురువారం మృతి చెందిన ఆయిలి లక్ష్మీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బాధిత కుటుంబానికి బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ నిత్యావసర సరుకులను అందజేశారు. సహాయం చేసిన వాల్దాస్ మల్లేష్ గౌడ్‌కు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కాపూర్ బిజెపి నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

జోగిపేట, నవంబరు 8, ప్రభాతవార్త: మండల పరిధిలోని అల్మాయిపేట శివారులో డిసిఎం వ్యాను అదుపుతప్పి ఓ వ్యక్తిని ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతిచెందిన సంఘటన శుక్రవారంనాడు మధ్యాహ్నం జరిగింది. ఇందుకు సంబంధించచిన వివరాలు ఇలా ఉన్నాయి. అందోలు మండలం నాదులాపూర్ గ్రామానికి చెందిన తలారి కిష్టయ్య(52) 161 జాతీయ రహదారిపై పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో వేగంగా పిట్లం నుంచి కర్నూలు వెళ్తున్న డిసిఎం వ్యాను రోడ్డుమీద పనిచేస్తున్న కిష్టయ్యను ఢీకొట్టడంతో కిష్టయ్య మృతిచెందాడు. దీంతో అతని మృతదేహాన్ని పంచనామా నిమిత్తం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు జోగిపేట ఎస్ఐ పాండు తెలిపారు.

రైతు ధర్నాను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా

కొల్చారం, నవంబరు 8 ప్రభాతవార్త: నేడు (శనివారం) మధ్యాహ్నం 12 గంటలకు మండల కేంద్రమైన కొల్చారంలోని ఎంపిడివో కార్యాలయం వద్ద నిర్వహించే రైతు ధర్నాను విజయవంతం చేయాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా కోరారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ ధర్నాకు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావులు రానున్నట్లు తెలిపారు. ధర్నాలో అన్ని గ్రామాల రైతు సోదరులు, తాజా మాజీ ఎంపిపి, తాజా మాజీ జెడ్పిటిసి, తాజా మాజీ సర్పంచులు, తాజా మాజీ ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్‌లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

నర్సాపూర్ నవంబరు 8. ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వే ఈనెల 9 నుండి ప్రారంభమవుతున్నందున ఈ సర్వేలో భాగంగా సూపర్‌వైజర్‌లతో పాటు ఎన్యుమరేటర్‌లు ఈ సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో కులగణన చేసే సూపర్‌వైజర్‌లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో మధులత, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, ఎంపివో వైద్య శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను తు.చ. తప్పకుండ పాటించాలని సూచనలు అందించారు.

అధిక సాంద్రతతో పత్తిసాగుకు అధిక దిగుబడి

అధిక సాంద్రతతో పత్తిసాగు లాభాలను వివరిస్తున్న శాస్త్రవేత్త

జోగిపేట, నవంబరు 8, ప్రభాతవార్త: అధిక సాంద్రత పద్ధతిలో పత్తిని సాగుచేస్తే పత్తిలో అధిక దిగుబడిని సాధించవచ్చని సంగుపేట ఏరువాక కేంద్రం సమన్వయకర్త, శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ సూచించారు. శుక్రవారం సంగుపేట ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో అధిక సాంద్రత పద్ధతుల్లో సాగుపై వ్యవసాయ విద్యార్థులకు పలు ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులకు వివిధరకాల వ్యవసాయ నమూనాలను రాహుల్ విశ్వకర్మ క్షుణ్ణంగా వివరించారు. సమగ్ర వ్యవసాయ పద్ధతులు, ఉద్యాన పంటలు, పశుసంవర్ధక, అధిక సాంద్రత సాగు విషయాలపై అవగాహన కల్పించారు. అధిక సాంద్రతలో పత్తి సాగుతో ఎకరాకు 25 వేల వరకు మొక్కలు వస్తా యని, పంటకాలము తక్కువగా ఉన్నందున ఒకే సారి పూతకాయలు రావటం, పంట త్వరగా వస్తుందన్నారు. తద్వారా గులాబి పురుగు, కాయ తొల్చు పురుగుల బారినుంచి తప్పించుకొని నికర ఆదాయం పొందవచ్చని ఆయన సూచించారు. కృషి విజ్ఞానకేంద్ర శాస్త్రవేత్తలు రవికుమార్, ప్రతాప్‌రెడ్డి ఈ పద్ధతిలో సాగుచేయటం రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. పరిలో పంట అనంతర చర్యలు, పంట అవశేషాలు కాల్చవద్దన్నారు. వ్యవసాయ పరిశోధన స్థానం నత్నాయిపల్లి శోభారాణి మాట్లాడుతూ, అధిక సాంద్రత సాగులో మొదటిపంట కాగానే వెంటనే రెండో పంటకాలానికి విత్తుకొనుటకు ఆస్కారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త కె.సరిత, వ్యవసాయాధికారులు ప్రవీణ, స్వప్న, శ్రీహరి, రేఖా, మనోజ్, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

కులగణనకు ఇంటింటి వివరాలు సేకరించాలి

కులగణన సర్వేను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి అఖిలేష్ రెడ్డి

గుమ్మడిదల, నవంబరు 8 ప్రభాతవార్త: కుల గణన సర్వేలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించాలని మండల ప్రత్యేక అధికారి అఖిలేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమై గుమ్మడిదలలో మండల ప్రత్యేక అధికారి అఖిలేష్ రెడ్డి ఎంపీడీవో ఉమాదేవితో కలిసి ఇంటింటికీ వెళ్లి కుల గణన సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధంగా ప్రతి ఇంటికి ప్రత్యక్షంగా వెళ్లి పూర్తి వివరాలు సేకరించి కుల గణనను విజయవంతం చేసి ప్రభుత్వ ఫలాలు ప్రతి కుటుంబానికి అందే విధంగా చూడాలన్నారు. గ్రామ పరిధిలో అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు కుల గణనకు సంబంధించిన ఆయా అధికారులు భాగంగా వివరాలు సేకరించి భద్రపరచాలని తెలిపారు. అనంతరం గ్రామంలో ప్రతి గుమ్మానికి అంటించిన కుల గణన స్టిక్కర్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రభాకర్, నాయకులు మేకల భిక్షపతి, గ్రామ పంచాయితీ సిబ్బంది కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలి

పెద్దశంకరంపేట, నవంబరు 8 ప్రభాతవార్త: పెద్దశంకరంపేట మండల పరిధిలోని 33/11 కేవీ శంకరంపేట, 33/11 కేవీ జంబికుంట సబ్ స్టేషన్‌ల పరిధిలోని గ్రామ ప్రజలకు నేడు (శనివారం) ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ రెండు సబ్ స్టేషన్‌ల పరిధిలోని గ్రామల ప్రజలకు విద్యుత్ సరఫరా అంతరాయానికి ప్రజలు సహకరించాలని పెద్దశంకరంపేట విద్యుత్ ఏఈ యాసిన్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు.

రైతుల మేలు కోసమే కొనుగోలు కేంద్రాలు

ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో జయచంద్రారెడ్డి

వెల్దుర్తి, నవంబర్ 8 ప్రభాతవార్త: మండల పరిధిలోని హస్తాల్‌పూర్, నెల్లూరు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం తూప్రాన్ ఆర్డీవో జయచంద్రా రెడ్డి పరిశీలించారు. ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరగాలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి కుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ప్రభుత్వం మద్దతు ధర అందిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏదీ ఏమైనా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని, తప్పకుండా రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో సర్వేను పరిశీలించిన డిపిఓ

చౌటకూరు, నవంబరు 8, ప్రభాతవార్త: మండల పరిధిలోని కోర్పోలు, సరాప్‌పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే పనులను (ఇండ్లకు స్టిక్కర్లు అంటించడం) శుక్రవారం జిల్లా పంచాయితీ అధికారి సాయిబాబా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎన్యూమరేటర్లతో ప్రత్యేకంగా సమావేశం అయిన డిపిఓ సాయిబాబా పలు సూచనలు చేశారు. ఈ నెల 9వ తారీఖు నుంచి ప్రారంభం కానున్న కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎన్యూమరేటర్లకు సూచించారు. గ్రామంలోని ప్రతి కుటుంబంలో సర్వేను నిర్వహించి తప్పులు దొర్లకుండా నమోదు చేయాలన్నారు. గ్రామాల నుంచి వలస వెళ్లిన వారిని గ్రామాలకు ఆహ్వానించాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్యంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పంచాయితీ సిబ్బందికి హెచ్చరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలరాజు, ఇంచార్జి ఎంపిడిఓ, ఎంపిఓ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు నమోదు తప్పనిసరి

నాగల్‌గిద్ద, నవంబరు 8, ప్రభాతవార్త: అర్హత కల్గిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదుచేసుకునేలా బిఎల్ఓలు అవగాహన కల్పించాలని తహసీల్దార్ శివకృష్ణ సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన నాగల్ గిద్దలో బిఎల్ఓలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శివకృష్ణ మాట్లాడుతూ రానున్న రెండు రోజులు (9,10 తారీఖులలో) గ్రామాలలో పకడ్బందీగా పోలింగ్‌బూత్ కేంద్రాల వద్ద ప్రత్యేక సమ్మరీ కార్యక్రమం నిర్వహించాలని బిఎల్ఓలకు సూచించారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని అర్హులందరు సద్వినియోగం చేసుకునేలా బిఎల్‌లో తమవంతు చొరవ తీసుకోవాలని తహసీల్దార్ శివకృష్ణ సూచించారు.

ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

ధాన్యాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్

గుమ్మడిదల, నవంబరు 8 ప్రభాతవార్త: రైతుల వద్ద నుంచి ప్రతి వడ్ల గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం గుమ్మడిదలలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు. సన్నవడ్ల నిర్ధారణ ఎలా చేయాలో సిబ్బందికి ప్రయోగాత్మకంగా చూపించారు. అలాగే వడ్లు తునికి మిల్లుకు పంపించడంలో అలసత్వం ఉండరాదని సెంటర్ నిర్వాహకులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు మందుస్తు జాగ్రత్తలను రైతులకు తెలియజేయాలని తెలిపారు. అకాల వర్షా లతో ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు, ఏఈవోలు, నిఖిత, ప్రణవి, మౌనిక, రైతులు తదితరులు ఉన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పి

పోలీస్ స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేస్తున్న డిఎస్పి వెంకట్‌రెడ్డి

వెల్దుర్తి, నవంబరు 8 ప్రభాతవార్త: వెల్దుర్తి పోలీస్ స్టేసన్‌ను శుక్రవారం తూప్రాన్ డిఎస్పి వెంకట్‌రెడ్డి ఆకస్మింగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు, పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించారు. ఇటీవల జరిగిన దొంగతనాల విషయాన్ని పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో దొంగతనాలను నియంత్రించడం కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, దీంతో దొంగలను పట్టుకోవడానికి సులువుగా ఉంటుందన్నారు. అలాగే గ్రామాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట తూప్రాస్ సీఐ రంగ కృష్ణ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

దుబ్బాక,(అక్బర్‌పేట భూంపల్లి), నవంబరు 8, ప్రభాతవార్త: అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని నగరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఎస్‌సిఎస్ చైర్మన్ షేర్ల కైలాసం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎస్‌సిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తూ, రైతులకు మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. రైతులు దళారులు నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం అందించే మద్దతు ధరకు ధాన్యం అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రవి, పిఎసిఎస్ సిఈఓ మోహన్, బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, నేషనల్ కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు గజబింకర్ అశోక్, నరేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డి

సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 8 ప్రభాతవార్త: శ్రీ సహకార ప్రసన్నాంజనేయ శివ పంచాయతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ పూజల్లో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం హవేలీఘనపూర్ మండలం రాజ్‌పేట గ్రామంలోని శ్రీ సహకార ప్రసన్నాంజనేయ శివ పంచాయతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం కన్నుల పండుగలా సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి అనుగ్రహంతో గ్రామం పచ్చగా ఉండాలని, ప్రతి కుటుంబ చల్లగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హవేలీఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్.శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచి సరిత సాయాగౌడ్, యామిరెడ్డి, లింగం, లక్ష్మీనారాయణ, సాయిలు, కిషన్, చెన్నాగౌడ్, మాజీ ఎంపిటిసి సిద్ధారెడ్డి, దుర్గారావు, నాయకులు గోపాల్‌రావు, బాబాగౌడ్, సావ సాయిలు, రాంచంద్రారెడ్డి, సంతోష్‌గౌడ్, అశోక్, మల్లేశం, భూమయ్య, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

ధారూర్ క్రైస్తవ జాతర ప్రారంభం

నారాయణఖేడ్, నవంబరు 8 ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లాలో జరిగే మెథోడిస్టు చర్చి ధారూర్ క్రైస్తవ జాతర ఈనెల 12వ తేది నుంచి 17 వరకు జాతర మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నారాయణ ఖేడ్ డిఎస్ కె.సంజీవరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 102 ధారూర్‌లో జరిగే మహోత్సవాలకు క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని జాతర మహోత్సవం విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఇండియాలోని అతి పెద్ద మెథోడిస్టు జాతరను హైదరాబాద్, బెంగుళూర్ రీజినల్ కాన్ఫరెన్సెస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి బిషప్ డాక్టరు ఎం.ఎ.డానియేలు స్థానిక బిషప్ (హెచ్ఆర్.సి.), ఆశా డేనియల్ ప్రెసిడెంట్ డీకానెసెస్ కాన్ఫరెన్సు(హెచ్ఆర్‌సీ), బిషప్ ఎన్.ఎల్.కర్‌కరే స్థానిక బిషప్ (బిఆర్.సి), కమల్ కర్కరే డ్రెసిడెంట్ డీకానెసెస్ (బిఆర్.సి), ముఖ్య ప్రసంగికులు బిషప్ ఎన్.ఎల్.కరెకరే, బిషప్ డా.ఎం.డానియేలు, బిషప్ డా.ఇ.డి.యేసురత్నంచే దైవసందేశం ప్రసంగించబడును. ఆదివారం ఆరాధన కార్యక్రమం ఉదయం 10.30 గంటలకు జరుపబడును. జాతరకు నారాయణఖేడ్, జహీరాబాద్, బీదర్ డిపోలనుంచి ప్రత్యేకబస్సులు ఉంటాయని ఆయన తెలిపారు.

ఆలయనిర్మాణ పూజల్లో పాల్గొన్న చంద్రశేఖర్‌రెడ్డి

నిజాంపేట్, నవంబరు 8, ప్రభాతవార్త: మండల పరిధిలోని నమ్లిమేట్ తండాలో దర్గాభవాని ఆలయ నిర్మాణానికి భూమిపూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి హాజరై పూజల్లో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలకు చేరుకున్న చంద్రశేఖర్‌రెడ్డిని ఆలయ నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ పండిత్ నాయక్, నాయకులు ఈశ్వరప్ప, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ వాసు తదితరులు పాల్గొన్నారు.

వివాహవేడుకల్లో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి...

మండల పరిధిలోని డోవూర్ గ్రామ నాయకులు, న్యాయవాది సంగన్న సోదరుడి వివాహవేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వేడుకలకు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించి కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఈశ్వరప్ప, పండరిరెడ్డి, అంజిరెడ్డి, సిద్ధారెడ్డి, బి.రాజు, అశోక్, శివన్న, అంబదాస్, హన్మగొండ తదితరులు పాల్గొన్నారు.

మాధవిని పరామర్శించిన చంద్రశేఖర్‌రెడ్డి...

మండల పరిధిలోని బాచేపల్లి గ్రామానికి చెందిన మాధవి ఆనారోగ్యానికి గురై మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్నట్లు తెలుసుకున్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి ఆలసుపత్రికి చేరుకుని మాధవిని పరామర్శించారు. మాధవికి మెరుగైన వైద్యం అందించాలని చంద్రశేఖర్‌రెడ్డి ఆసుపత్రి డాక్టర్‌లకు సూచించారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీయాలి

నిజాంపేట్, నవంబరు 8, ప్రభాతవార్త: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని మండల విద్యాధికారి శ్రీరాములు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నిజాంపేట్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావుతో కలిసి సైన్స్ ఫెయిర్ విజయవంతానికి ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీరాములు మాట్లాడుతూ ఈ నెల 21,22,23 తారీఖులలో జిల్లా స్థాయి ఇన్స్పైర్, విద్య, వైజ్ఞానిక ప్రదర్శన కార్యమాలు ఉంటాయని, మండలం నుంచి విద్యార్థులు (బాల శాస్త్రవేత్తలు) అధికసంఖ్యలో పాల్గొనేలా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సాహించాలన్నారు. జిల్లాస్థాయి కేంద్ర ప్రభుత్వంచే గుర్తించబడిన దాదాపు 300 నూతన ఆవిష్కరణలు ప్రదర్శనలో ప్రదర్శించనున్నారన్నారు. సైన్స్ ఫెయిర్‌లో ఆవిష్కరణలను ప్రతి పాఠశాల నుంచి వచ్చేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో నిజాంపేట, నాగదారు, బాచేపల్లి, రామిరెడ్డిపేట జిల్లా పరిషత్ పాఠశాలల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రాథోడ్, స్వతంత్రం, విజయ్‌కుమార్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెటల్‌కుంటలో ఘనంగా బాలమేళా

మెటల్‌కుంటలో చిన్నారులతో బాలమేళా నిర్వహిస్తున్న దృశ్యం

న్యాల్‌కల్, నవంబరు 8, ప్రభాతవార్త: మండల పరిధిలోని మెటల్‌కుంట గ్రామంలో శుక్రవారం గ్రామంలోని 3 అంగన్‌వాడి కేంద్రాల చిన్నారులతో బాలమేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారులకు (3 నుంచి 6 సంవత్సరాల లోపు) ఆట, పాట, సృజనాత్మకత, సంసిద్ధత కార్యక్రమాలు నిర్వహించారు. 6 సంవత్సరాల లోపు చిన్నారులకు 85శాతం మెదడు అభివృద్ధి చెందుతుందని అంగన్‌వాడి టీచర్లు సత్యమ్మ, ఉమా మాణిక్యమ్మ, అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ పాల్గుణ కవితలు అన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మెటల్‌కుంట మాజీ సర్పంచ్ గుండంగారి తిరుపతిరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ ప్రధాన కార్యదర్శి పీటర్ రాజు, ఎఫ్ఎన్‌సి అంజమ్మ, సూపర్‌వైజర్లు అనిత కుమారి, రాధమ్మ, సద్గుణ, తులసమ్మ, నాయకులు పి.మాణిక్‌రెడ్డి, పి. శ్రీకాంత్, నరేందర్, ఎస్.శ్రీకాంత్‌రెడ్డి, సాలోమన్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల ఆందోళన

వెల్దుర్తి, నవంబరు 8 ప్రభాతవార్త: మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ప్రాథమిక సహకార వ్యవసాయ సహకారం సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద శుక్రవారం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారు. అధికారులు మ్యాచర్ మిషన్‌త